TGTEL/26/A0372

మన మహతి న్యూస్


తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 16 మంగళవారం, ఫిబ్రవరి 10, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు గెలిస్తే వాళ్లు

# అభివృద్ధి చేస్తారా?

**హైదరాబాద్ :**భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయా లని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్ని కల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు–రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చా రని గుర్తు చేశారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, మోదీ ని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని అన్నారు. బండి సంజయ్ మాటమార్చారు : మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ మనల్ని అవమానించారని, మనల్ని అవమానించి తర్వాత ఓటు వేయాలని ఫడణవీస్ కోరారని, వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ తిరిగిస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి వస్తువులన్నీ తిరిగిస్తామని బండి సంజయ్ ప్రకటించారని వెల్లడించారు. బండి సంజయ్ హామీలను నమ్మి జీహెచ్ఎంసీలో 50 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారని విమర్శించారు. బీమా డబ్బులు వచ్చేదానికి బండి సంజయ్ రికమెండేషన్ ఎందుకో? ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు సత్రం భోజనానికి పెద్దారెడ్డి రికమెండేషన్ అన్నట్లుందని ఎద్దేవా చేశారు.“2014–19 వరకు రాజ్యసభలో



బీజేపీకి మెజార్టీ లేదు. 2014–19 వరకు రాజ్యసభలో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన చట్టాలను బీఆర్ఎస్ ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని బీజేపీ నేతలు చెప్పారు. మీకు చేతగాకపోతే మాకు అప్పగించండి 48 గంటల్లో అరెస్టు చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి ఆర్నెళ్లు అవుతుంది. కాళేశ్వరం అవినీతి కేసులో ఇప్పటివరకు ఒక్కరినీ విచారణకు పిలవలేదు.” – రేవంత్ రెడ్డి, సీఎంప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారు : ఎన్నికలొచ్చాక మళ్లీ కేంద్రం నిధులు తెస్తామని కిషన్‌రెడ్డి చెబుతున్నారని, తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ప్రకటనపై సీఎస్‌ను అడిగానని, మనం రూపాయి చెల్లిస్తే కేంద్రం 42 పైసలు ఇస్తుందని చెప్పారని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుందని, బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ. 6.16పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? నిలదీశారు. మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలని అన్నారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయని, మన రాష్ట్రానికి వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారని, హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారని, కేంద్రం తన విచక్షణను ఉపయోగించి చేయాల్సిన పనులను తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. కుంభమేళాకు వేల కోట్లు నిధులు ఇస్తారని, తెలంగాణలో జరిగే సమ్మక్క–సారక్క జాతరకు, గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వరని, తెలంగాణకు కేంద్రం ల ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని కిషన్‌రెడ్డి చెప్పగలరా? ప్రశ్నించారు.

## ఏ అవసరం ఉన్నా

# అండగా నిలుస్తా

**ఖమ్మం, ఫిబ్రవరి 9:** ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్య లు చేశారు. గత 10 సంవత్స రాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సు లు, సహకారంతో మధిర మున్సిపా



లిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశాన వాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్–టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఓటుకు నోటు కేసు

# సాక్ష్యాలను కాల్చేశారు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 9:** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ. 4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ఫైర్ అయ్యారు. కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత..జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త,



దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త?మ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు. ఈ క్రమంలో రాజలింగమూర్తి కుమార్తె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మా నాన్నను బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హరిబాబు కలిసి హత్య చేశారని ఆమె ఆరోపించారు.

## సైబర్ నేరగాళ్ల వేధింపులు తాళలేక

# వ్యక్తి ఆత్మహత్య

**ములుగు, ఫిబ్రవరి 9, :** సైబర్ నేరగాళ్ల వేధింపులు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. మూడు రోజులుగా సాగుతున్న మానసిక వేధింపులను తట్టుకోలేక ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం గ్రామానికి చెందిన కోరం రామారావు అనే వ్యక్తి బలవన్మ రణానికి పాల్పడ్డారు. మృతుడు రామారావు రాసిన సూసైడ్ నోట్ ప్రకారం, సైబర్ నేర గాళ్లు ఆయన ఫోన్‌ను హ్యాక్ చేశారు. గత మూడు రోజులుగా నిరంతరం ఫోన్ చేస్తూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తూ వేధింపులకు పాల్పడ్డారు. ఈ వేధింపులు భరించలేక రామారావు గడ్డి మందు తాగి ఆత్మహ త్యాయత్నం చేశారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ.. పరిస్థితి విషమిం చడంతో రామారావు మృతి చెందారు. చనిపోయే ముందు రామారావు రాసిన నోటు ఇప్పుడు కలకలం రేపుతోంది. తన వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, ఫోన్ హ్యాక్ చేసి వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ప్రాణం పోవడానికి కారణమైన సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదనతో నోటులో కోరారు. రామారావు మృతితో తిప్పాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల ప్రచార

# పర్వం ముగిసింది

## - తాయిలాల పంపిణీ జోరందుకుంది!

**హైదరాబాద్ :** పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు



ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. జోరందుకున్న తాయిలాల పంపిణీ : పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు..

## ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ర్యాంకులు

# మొదటి స్థానం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో నూతన సంస్కరణలు తీసుకు వస్తున్నారు. ప్రభుత్వ పాలనలో సాంకేతికత వినియోగానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు.. అదే టెక్నాలజీ సాయంతో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందనే దానిపై ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించు కుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటుగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు ఏ మేరకు చేరుతోంది.. ప్రజలలో సంతృప్త స్థాయి ఎంతమేరకు ఉందనే దానిపై చంద్ర బాబు ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకుంటూ ఉంటారు. అలాగే ఎమ్మెల్యేల పనితీరుపైనా.. నియో జకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు ఎంత మేరకు అందుబాటులో ఉంటున్నారనే దానిపై ఎప్పట ికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది. పర్యవేక్షణ మాత్రమే కాదు.. వెనుకబడిన ఎమ్మెల్యేలకు సూచ నలు, మందలింపులు కూడా ఉంటాయి. ఇటీవలే ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు కూడా నిర్వహించారు చంద్రబాబు.. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో ఎక్కువమంది తొలిసారిగా శాసన సభ్యులైన వారే ఉన్న కారణంగా.. వారికి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ వస్తున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వివిధ అంశాలను ప్రాతిప దికన తీసుకుని నియోజకవర్గాలకు ర్యాం కులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కుల తో పాటుగా.. ాాం,ాా, దీ గ్రేడ ులుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైళ్ల పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు దికగా తీసుకుని నియోజ కవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేల వివరాలను తాజాగా వెల్లడించారు.

# సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

- రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ
- సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు
- కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్
- బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ

**న్యూ ఢిల్లీ :** హిందూ మహాసముద్ర ప్రాంత ంలో వ్యూహాత్మకంగా కీలకమైన సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటిం చింది. ప్రధాని నరేంద్ర మోదీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ మధ్య దిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం 175 మిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఆ నిధులతో సెషెల్స్‌లో అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో కీలక ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఆరు రోజుల భారత పర్యటనలో భాగంగా హెర్మినీ మోదీతో




సోమవారం మధ్యాహ్నం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని పేర్కొన్నారు. భారత్– సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం” అని మోదీ తెలిపారు. ప్రకటించిన 175 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈ–మొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు, రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు చెప్పారు.

# హార్వర్డ్‌కు పోయినా

# రేవంత్‌రెడ్డి భాష మారదు

**సిద్దిపేట, ఫిబ్రవరి 9, :** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెం డర్ ఇవ్వట్లేదు కానీ.. స్కాం క్యాలెండర్ మాత్రం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కార్‌లో నెలకో కుంభకోణం వెలుగు చూస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా, అంతరిక్షానికి పోయినా ఆయన భాష మారదని సెటైర్లు గుప్పించారు. దుబ్బాకలో హరీశ్‌రావు,



ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం. రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని హరీశ్‌రావు విమర్శలు చేశారు. 420 హామీలు ఇచ్చి రెండున్నరేళు అయిందని.. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఒక్క బసు ఫ్రీ ఇచ్చారని... కానీ మగవాళ్లకు డబుల్ రేట్ చేశారని ధ్వజమెత్తారు. తాను పొడుగు ఉన్నానని, ఇంగ్లీష్ వస్తదని మాజీమంత్రి కేటీఆర్‌ను ఇంగ్లీష్ రాని రేవంత్‌రెడ్డి తిడుతున్నారని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ సర్కార్‌లో రెండుసార్లు రైతుబంధు ఇచ్చి.. మరో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి బంద్ చేసిండు తప్ప.. కొత్తవి ఏమన్నా అమలు చేశారా అని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకురావడమే కేసీఆర్ చేసిన తప్పు అని ప్రశ్నించారు. దేవుడిని మోసం చేసిన రేవంత్‌రెడ్డి ప్రజలను కూడా మోసం చేస్తారని ఎద్దేవా చేశారు. నీళ్లివ్వకపోతే కొట్లాడుతాం..రేవంత్‌రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాకు మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ఎందుకు రావడం లేదంటే.. ఇక్కడ తాను ఉన్నానని, కాంగ్రెస్‌కి ఒక్క సీటు కూడా రాదని ఇక్కడకు రావట్లేదని హరీశ్‌రావు విమర్శలు చేశారు.

# అశోక్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ విద్యార్థి సేన క్రికెట్ టోర్నమెంట్

- రెండవ రోజు ప్రారంభించిన అశోక్ నాయక్
- విద్యతో పాటు విజ్ఞానాన్ని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలి.
- సేవాలాల్ విద్యార్థి సేన స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వంకుడోత్ అశోక్ నాయక్

**వరంగల్ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి:**
కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు, సేవాలాల్ సేన క్రికెట్ టోర్నమెంట్ మరియు అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా ప్రారంభించిన యూనివర్సిటీఅశోక్ నాయక్ . కాకతీయ యూనివర్సిటీ బంజారా గిరిజన విద్యార్థుల ందరూ విద్యతో పాటు శారీరక దృఢత్వం, వ్యాయామ విద్య ఆటలతో సోదర భావాన్ని పెంపొందించి సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బంజారా విద్యార్థి పాటుపడాలని వీసి ఆకాంక్షించారు. ఇంత ఘనంగా కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని క్రీడలను ఏర్పాటు చేయడంలో బంజారా విద్యార్థుల ఉత్సాహాన్ని కొనియాడారు. గిరిజన విద్యార్థులతో పాటు యూనివర్సిటీలో



చదువుతున్న వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు ఈ సేవాలాల్ టోర్నమెంట్లో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని, విద్యతో పాటు విజ్ఞానాన్ని, సోదర భావాన్ని పెంపొందించు కోవాలని కాకతీయ యూనివర్సిటీ దాదాపు 32 విభాగాలను చెందిన విద్యార్థులు, గిరిజన సంఘం నాయకులు, సేవాలాల్ సేన ఇతర వర్గాల విద్యార్థులు సేవాలాల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని చాలా ఉత్సాహంగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్న సంగతి యావత్ రాష్ట్ర బంజారా యువకులకు ఎంతో ఆదర్శవంతంగా ఉంటుందని ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని క్రీడా పోటీలను చాలా ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూనివర్సిటీ బంజారా విద్యార్థులను ముఖ్యంగా అశోక్ నాయక్ ను అతని మిత్రులను అభినందిస్తూ ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్. రమేష్ నాయక్ ,లైబ్రరీ ఇంచార్జ్ జవహర్, ప్రొఫెసర్ ఈసం నారాయణ ,హన్మకొండ సేవాలాల్ సేన అధ్యక్షుడు మురళి నాయక్ మరియు సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పవన్ నాయక్, శ్రీను,వెంకన్న, సచిన్, శ్రీకాంత్,అశోక్, పాల్గొన్నారు....

# లంబాడీల ఐక్య వేదిక పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా వడిత్య శోభన్ బాబు

రాష్ట్ర అధ్యక్షులు. రాజ్ కుమార్ జాదవ్ గారికి మరియు ముఖ్య సమన్వయకర్తలు స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ జాదవ్ రమేష్ నాయక్ గారికి మరియు ఖమ్మం జిల్లా లైవ్ అధ్యక్షులు డాక్టర్ మంగీలాల్ జాదవ్ గారికి .రాష్ట్ర కమిటీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.అలాగే, నన్ను ఎల్లప్పుడూ ఆశీర్వదిస్తూ, నాపై అచంచలమైన నమ్మకాన్ని ఉంచిన నా తోటి గిరిజన సోదర సోదరీమణులకు, పెద్దలకు నా నమస్కారాలు. సద్గురు సేవాలాల్ మహారాజ్ గారి ఆశీస్సులతో, మన జాతి (లంబాడీ, బంజారా, సుగాలీ) అభివృద్ధి కోసం, మన హక్కుల సాధన కోసం మరియు నియోజకవర్గంలోని ప్రతి తండా అభ్యున్నతి కోసం నా శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను.ఈ పదవిని బాధ్యతగా స్వీకరిస్తూ, మీ అందరి సహకారంతో ముందుకు సాగుతానని కోరుకుంటున్నాను.కృతజ్ఞతలతో,


LAMBADIS' IKYA VEDIKA (LIVE)
లంబాడీల ఐక్య వేదిక (లైవ్)
Reg. No. : 142/2018, (Voice of Gor Banjara)
State Chief Coordinator
Jadhav Ramesh Naik
(M.Tech - IISC Bangalore)
RULE TELANGANA MOVEMENT (RTM)
For GORUR GOR VAT a direction of SADGURU SEVALAL MAHARAJ
APPOINTMENT LETTER
Date 09 / 02 / 2026
To,
VADTHYA SHOBAN BABU ( B. TECH )
LOKYA THANDA
KUSUMANCHI MANDAL
PALAIR ASSEMBLY
KHAMMAMA DISTRICT
Subject:Appointment of:- LIVE CONSTITUENCY PRESIDENT
For:- PALAIR ASSEMBLY CONSTITUENCY
Iam here by inform you that you are appointed as :- LIVE CONSTITUENCY PRESIDENT
of LAMBADIS' IKYA VEDIKA (LIVE) of PALAIR ASSEMBLY CONSTITUENCY, KHAMMAM DISTRICT
with effect from:- 09 / 02 / 2026 Valid upto:- 31 / 12 / 2027
I Hope that you will accept the responsibility & strive in view of development of LAMBADIS', BANJARAS,SUGALIS , its synonym GOR ethnic groups and for denotified, notified, nomadic and seminomadic tribes.
I Wish you all the best & Congratulations.
UPDATE THIS COPY TO LIVE STATE PRESIDENT Dr.RAJ KUMAR JADHAV's WhatsApp No. 86864 01234
Note:- 1. If You are found in any direct or indirect aliance with any Tribal/Lambadis organization this Appointment deemed to be cancelled with immidiate effect.
2.Membership fee Minimum 100/- for executive wing per month to be paid then only this appointment is valid.
Copy to LIVE State Office
Copy to LIVE District Office
Copy to :- VADTHYA SHOBAN BABU ( B. TECH )
Appointment Copy No:- MP / 2024 / AGM 1012
STATE CHIEF COORDINATOR
JADHAV RAMESH NAIK GUGULOTH

**వడిత్య శోభన్ బాబు**
**పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు,**
**లంబాడీల ఐక్య వేదిక**

# కొండపల్లి మున్సిపల్ పారిశుద్ధ్య మహిళా కార్మికులని ఫోన్ సంభాషణ లో కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి -(సీఐటీయూ)

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.10**




కొండపల్లి పారిశుద్ధ్య మహిళా కార్మికుల్ని ఫోను సంభాషణలో కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలనితిరువూరు మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ కొండపల్లి కమీషనర్ నివాసంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా కార్మికులపై ఫోన్ సంభాషణలో కొండపల్లి మున్సిపల్ రెవెన్యూ అధికారి ఆర్ఓ రామకృష్ణ ఇతరులతో కించపరుస్తూ వ్యక్తిగత గౌరవ ప్రతిష్టను భంగం కలిగే విధంగా వ్యవహరించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదైనా నేటికీ ఆర్వోను సస్పెండ్ చేయకపోవడం పై ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) తీవ్రంగా తిరువూరు కమిటీ ఖండిస్తుంది. అంతేకాకుండా తక్షణమే రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ను విధుల నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చేపలమడుగు నాగరాజు,రవి,కావూరి రమణ, సామ్రాజ్యం,కృష్ణవేణి విజయమ్మ,బాబురావు,వేణు శ్రీను,వెంకట్ రావమ్మ కార్మికులు పాల్గొన్నారు.

# చీఫ్ మినిస్టర్ కప్--2025 జిల్లా స్థాయి క్రీడోత్సవాల ప్రారంభం

- హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఘనంగా పోటీలు







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 9 జిల్లా ప్రతినిధి సంతోష్ కుమార్:** తెలంగాణ ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్--2025 జిల్లా స్థాయి క్రీడోత్సవాలు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్లో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఓఎస్‌డీ శ్రీమతి మమత, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి ఐ. విజయ కుమారి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.09-02-2026న నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, కో-కో, ఫుట్‌బాల్ మరియు సైక్లింగ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో సుమారు 500 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసి పంపిస్తామని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు.

అలాగే రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకుమొదటి బహుమతి -- రూ.1,00,000,
రెండో బహుమతి -- రూ.75,000,
మూడో బహుమతి -- రూ.50,000
నగదు బహుమతులుగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసే దిశగా దోహదపడతాయని అధికారులు తెలిపారు.

# విస్సన్నపేట సిద్ధార్థ కళాశాలలో అన్ని విద్యా సంస్థల బసు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన

- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ!
- మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ




**విస్సన్నపేట న్యూస్:ఫిబ్రవరి.10**
ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట సిద్ధార్థ కళాశాలలో అన్ని విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదం రగకుండా ఎలా నివారించాలో జరిగిన తర్వాత ఏ విధంగా చర్యలు తీసుకోవాలో సూచించడం జరిగింది ప్రతి ఒక్క డ్రైవరు బస్సు ఎక్కేటప్పుడు బస్సు కండిషన్ చూసుకొని బ్రేకులు పడుతున్నాయా స్టీరింగ్ ఎలా ఉన్నది చూసుకోవాలి






ప్రమాదం జరిగితే మనల్ని మనం ఏలా రక్షించుకోవాలి ఎదుటి వాళ్లను ఎలా రక్షించాలి మంటలు చెలరేగితే ఎలా ఆర్పాలి అని శిక్షణా కార్యక్రమం ఇచ్చిన ఆర్టీవో సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దు మత్తు పానీయాలు సేవించి డ్రైవింగ్ చెయ్యొద్దు అని సూచనలు జరిగింది మత్తుమందు సేవించి టూ వీలర్ నడిపితే ఇద్దరికే ప్రమాదం జరుగుతుంది అని ఫోర్ వీలర్ అయితే నలుగురికి ప్రమాదం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా స్కూల్ బస్సు అయితే 50.మంది పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది కాబట్టి మత్తు,ఇచ్చే వాటి జోలికి వెళ్ళొద్దని తెలిపారు టైం కి డ్యూటీలో జాయిన్ అవ్వండి లేటుగా వచ్చి తొందరగా వెళ్లామంటే కంగారులోనే ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది ఇప్పుడు ఉన్న పరిస్థితులు బట్టి దాదాపు షుగర్,బీపీ లు ఉంటున్న నేపథ్యంలో ఏదయినా ఆనారోగ్య పరిస్థితి అనుకూలంగా లేదు అన్పిస్తే ఆరోజు సెలవు పెట్టండి ఒక్కరోజు సెలవు వలన ఏమి మునిగిపోదుఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ మేడా మోహన్ రావు మాట్లాడుతూ మా విద్యాసంస్థలే కాదు ఏ విద్యాసంస్థల్లోనైనా ప్రతి ఒక్కరు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది అని తెలిపారు.

# స్పెషల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్ ఆకస్మిక సందర్శన



**మన మహతి న్యూస్ పాల్వంచ** పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాఠశాలను ఉదయం స్టడీ అవర్స్ సమయంలో స్పెషల్ ఆఫీసర్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. గణితంలో ఉన్న సమస్యల సాధన ఎలా చేయాలో మెళుకువలను బోధించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు గణితముకు సంబంధించిన మెటీరియల్ ఉచితంగా అందజేశారు. ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్ట్ లలో 100% ఫలితాలకు కృషి అని అన్నారు.

# పిఆర్టియుటీఎస్ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియుటీఎస్ సంఘం 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూనెం నర్సయ్య సంఘ పతాకాన్ని ఆవిష్కరించి, వ్యవస్థాపకులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం పిఆర్టియుటీఎస్ ఎన్నో జీవోలు సాధించిందని, భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం కృషి కొనసాగుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘాలలో ఒకటైన పిఆర్టియుటీఎస్ ఉపాధ్యాయ హక్కుల సాధనలో ముందుంటుందని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు విజయనిర్మల, అసోసియేట్ అధ్యక్షులు రవీందర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కళావతి, రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయులు పుల్లయ్య, రాజేశ్వరరావు, రత్నంతో




పాటు వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రచార పర్వం ముగిసింది - తాయిలాల పంపిణీ జోరందుకుంది!



పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేరు.జోరందుకున్న తాయిలాల పంపిణీ : పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం ఈనెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. అలాగే 742 మంది జోనల్ అధికారులు, 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్ బృందాలు, 1,370 రిటర్నింగ్ అధికారులు, 1,547 ఏఆర్‌వోలు, 9వేల 560 పోలింగ్ అధికారులు, 31 వేల 428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసు సిబ్బందిని సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్టు సిబ్బందిని భద్రతలో వినియోగించనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే మరుసటి రోజున నిర్వహిస్తారు. ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు.ఏ పార్టీ నుంచి ఎంతమంది పోటీచేస్తున్నారంటే : రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు, రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవాలు సాధించారు. కోదాడ మున్సిపాల్టీలో ముగ్గురు వికారాబాద్‌లో ఇద్దరు ఎన్నిక లేకుండానే కౌన్సిలర్లయ్యారు. మహబూబ్‌నగర్, కరీంనగర్ కార్పొరేషన్‌లలో ఒకరు చొప్పున ఏకగ్రీవమయ్యారు. ఆలంపూర్, వికారాబాద్ మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవగా మిగతా 12 చోట్ల కాంగ్రెస్ నాయకులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కాంగ్రెస్ 2,948, బీఆర్ఎస్ 2,634, బీజేపీ 2,634 వార్డుల్లో పోటీలో ఉంది. రాష్ట్రంలోని అన్ని వార్డుల్లో కలిపి 2,786 మంది ఇండిపెండెంట్లు బరిలో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ 38, బీఎస్పీ 213, సీపీఎం 128, ఎంఐఎం 282, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288, సీపీఐ 168, జనసేన 332 స్థానాల్లో పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు యాభైరెండున్నర లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పురుషుల కంటే మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 32 జిల్లాల్లోని 7 కార్పొరేషన్లు, 116 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కలిపి పురుష ఓటర్లు 25 లక్షల62 వేల 369 ఉండగా మహిళలు 2680014 మంది, థర్డ్‌జెండర్లు 640 ఓటర్లు ఉన్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 52 లక్షల 43023 మంది ఓటర్లు ఉన్నారు.పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.జోరందుకున్న తాయిలాల పంపిణీ : పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ఈనెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. అలాగే 742 మంది జోనల్ అధికారులు, 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్ బృందాలు, 1,370 రిటర్నింగ్ అధికారులు, 1,547 ఏఆర్‌వోలు, 9వేల 560 పోలింగ్ అధికారులు, 31 వేల 428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసు సిబ్బందిని సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్టు సిబ్బందిని భద్రతలో వినియోగించనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే మరుసటి రోజున నిర్వహిస్తారు. ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు.ఏ పార్టీ నుంచి ఎంతమంది పోటీచేస్తున్నారంటే : రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు, రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవాలు సాధించారు. కోదాడ మున్సిపాల్టీలో ముగ్గురు వికారాబాద్‌లో ఇద్దరు ఎన్నిక లేకుండానే కౌన్సిలర్లయ్యారు. మహబూబ్‌నగర్, కరీంనగర్ కార్పొరేషన్‌లలో ఒకరు చొప్పున ఏకగ్రీవమయ్యారు. ఆలంపూర్, వికారాబాద్ మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవగా మిగతా 12 చోట్ల కాంగ్రెస్ నాయకులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కాంగ్రెస్ 2,948, బీఆర్ఎస్ 2,634, బీజేపీ 2,634 వార్డుల్లో పోటీలో ఉంది. రాష్ట్రంలోని అన్ని వార్డుల్లో కలిపి 2,786 మంది ఇండిపెండెంట్లు బరిలో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ 38, బీఎస్పీ 213, సీపీఎం 128, ఎంఐఎం 282, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288, సీపీఐ 168, జనసేన 332 స్థానాల్లో పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు యాభైరెండున్నర లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పురుషుల కంటే మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 32 జిల్లాల్లోని 7 కార్పొరేషన్లు, 116 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కలిపి పురుష ఓటర్లు 25 లక్షల62 వేల 369 ఉండగా మహిళలు 2680014 మంది, థర్డ్‌జెండర్లు 640 ఓటర్లు ఉన్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 52 లక్షల 43023 మంది ఉన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ని అశ్రయించిన తంగెళ్ళ బీడు ప్రజలు - ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన

**- మానవ హక్కుల పరిరక్షణ-ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ**
**తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.10**

తిరువూరు నగర పంచాయతీ తంగేళ్లబీడుకు చెందిన కొందరు మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ని ఆశ్రయించి విన్నతి ఫిర్యాదును మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబాకు అందించారు.ఆ పత్రములో రౌడీ షీటర్,బ్లాక్ మెయిలర్,హనీ ట్రాపర్ అయిన కనపర్తి రేణుక గతములో కొన్ని హత్యలు చేసి ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటుంది మేము ఏంటని ప్రశ్నిస్తే మీ గతి కూడా ఇలాగే ఉంటుందని మమ్మల్ని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుంది ఆ నేపథ్యంలోనే ఆమెకి పీడీ యాక్ట్ విధించి ఈ పేటలోకి రాకుండా నగర పరిష్కరణ



చేయాలని. మా పేర్లను బయట పెట్టవద్దని భయభ్రాంతులకు గురి అవుతూ ఫిర్యాదును అందజేసిన తంగేళ్ళ బీడు వాసులు. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆ రౌడీ షీటర్ పై ఉన్న నేర చరిత్రను తంగేళ్ల బీడు వాసులు ్యభ్రాంతులకు గురవుతూ ఇచ్చిన ఫిర్యాదును న్యాయవాదుల సమక్షంలో అధికారికంగా నోటరీ చేయించి తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంల డివిజనల్ అధికారి ఏ.వో, వైకుంఠ రావు కు పిడి యాక్ట్ విధించి నగర బహిష్కరణ చేయాలని ఫిర్యాదును అందించిన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మేర బాబా వాసం.త్వరలోనే రౌడీ షీటర్,బ్లాక్ మెయిలర్ పై,పోలీస్ కమిషనర్ వారికి ఫిర్యాదు చేసి హోంశాఖ మంత్రిని ఆశ్రయిస్తానని
ఈ సందర్భంగా తెలిపారు.

# 26 వార్డుల్లో కాంగ్రెస్ గెలిస్తే రూ.208 కోట్లతో సదాశివపేట అభివృద్ధి -- జగ్గారెడ్డి హామీ







**సంగారెడ్డి, ఫిబ్రవరి 09,మన మహతి న్యూస్:**
సదాశివపేట మున్సిపాలిటీలో గాంధీ చౌక్ వద్ద టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల అభిప్రాయాలు, సమస్యలు విన్న ఆయన పట్టణ అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో 26 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయించి మొత్తం రూ.208 కోట్లతో సదాశివపేటను అభివృద్ధి చేస్తానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు తీసుకొచ్చి పట్టణానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తానన్నారు.

2013లో నిరుపేదలకు 5,500 ఇళ్ల స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చామని గుర్తు చేసిన జగ్గారెడ్డి, కిరాయి ఇళ్లలో నివసించే వారికి కూడా ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే రూ.150 కోట్లతో రెండు సంవత్సరాల్లో మంజీరా నీటిని మున్సిపాలిటీకి అందిస్తానని హామీ ఇచ్చారు.

పట్టణం మధ్యలో పాత ప్రభుత్వాసుపత్రి వద్ద అందరికీ అందుబాటులో ఉండేలా కొత్త భవనం నిర్మిస్తామని తెలిపారు. మహిళల కోరిక మేరకు పిల్లలు, యువత కోసం స్విమ్మింగ్ పూల్, స్టేడియం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

తాను ఎమ్మెల్యేగా ఉన్నా, లేకున్నా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని స్పష్టం చేసిన జగ్గారెడ్డి, కష్టాల్లో ఉన్నవారు తన ఇంటి తలుపు తట్టాలని సూచించారు. గాంధీ మహాత్ముడి విగ్రహం సాక్షిగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానన్నారు.

పదేళ్ల పాటు కేసీఆర్ సీఎం, హరీష్ రావు కీలక శాఖల మంత్రిగా ఉన్నప్పటికీ సదాశివపేట అభివృద్ధి జరగలేదని విమర్శించారు. 2014కు ముందు తాను చేసిన పనులే ఇప్పటికీ కనిపిస్తున్నాయని అన్నారు. 2023 ఎన్నికల్లో తనను ఓడించేందుకు సంగారెడ్డికి రూ.27 కోట్లు పంపించారని ఆరోపించారు."రోజూ పాలిచ్చే ఆవు కావాలా? ఐదేళ్లకోసారి పాలిచ్చే ఆవు కావాలా?" అంటూ ప్రజలను ప్రశ్నించిన జగ్గారెడ్డి, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 26 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# జిల్లా పర్యవేక్షణ లో భాగంగా సోమవారం పీఎస్ డిఐ ట్ టీమ్ 2



ఐనవోలు మండలం నర్సిములాగూడెం ప్రాథమిక పాఠశాల ను పర్యవేక్షణ బృందం నోడల్ ఆఫీసర్ ఎల్. నరేంద్రనాయక్, సభ్యులు బి. శివప్రసాద్ సందర్శించటం చేయటం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రవీందర్ , ఉపాధ్యాయులు వంశీధర్ లతో సమావేశమై పాఠశాల లో జరుగుతున్న విద్య, విద్యేతర అంశాలను సమీక్షించడం జరిగింది పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ లో సర్టిఫికెట్ పేజీ యొక్క ప్రాధాన్యత ను తెలపడం తో



పాటుగా వివిధ రకాల రికార్డ్స్ లను పరిశీలించారు. అలాగే తరగతి గది పరిశీలన లోవిద్యార్థుల గుణత్మక ప్రగతికి వారు చేస్తున్న కృషిని కొనియాడారు. తరగతి గది లో ఉపాధ్యాయుల-విద్యార్థుల మధ్య ఉన్న బాండింగ్ ను ప్రత్యేకంగా ప్రశాం శించారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంపునకై మరింత శ్రద్ధ అవసరం అని అభిప్రాయపడ్డారు. పాఠశాల గ్రంధాలయ గది ఉన్నప్పటికీ పుస్తకాలు రాని విషయాన్ని గుర్తించారు. టీచర్ హ్యాండబుక్, పాఠ్యపుస్తకం,, వర్కబుక్ ల మధ్య సమన్వయ ల ఆవశ్యకత ను గుర్తుచేశారు ఆట స్థలం విశాలంగా ఉండటం విద్యార్థులు శారీరకంగా, మానసికంగా మరింతగా మెరుగు పడేందుకు అవకాశాన్ని కల్పిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని తగు సూచనలు టీం సభ్యులు పేర్కొన్నారు...

# తెలంగాణలో హత్యలు, దారుణాలు పెరిగాయి
## సీఎం రేవంత్‌పై డీకే అరుణ ధ్వజం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9, :** సీఎం రేవంత్‌రెడ్డిపై( బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ(తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.కేంద్ర నిధులు అవసరం.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించ డమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్
## 2 రోజులు పాటు వైన్స్, బార్లు బంద్!




తెలంగాణ రాష్ట్రంలో మందు బాబులకు ఇదో బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం సాయంత్రం 5గంటల నుంచి పోలింగ్ తేదీ అనగా ఫిబ్రవరి 11 సాయంత్రం 5గంటల వరకు రాష్ట్రంలోని ఎన్నికలు జరిగే 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో ఉన్న వైన్‌షాపులు, బార్లు మూతపడనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. అలాగే ఎన్నికల ఫలితాల రోజు అనగా ఫిబ్రవరి 13న కూడా మద్యం షాపులు, బార్లు మూతబడనున్నట్టు అధికారులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.ఇక రాష్ట్రంలో సోమవారం సాయంత్రంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో ఈ ఆంక్షలను అమల్లోకి తీసుకురానున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించినా, షాపులు ఓపెన్ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా దుకాణాలు లైసెన్స్‌లు కూడా రద్దు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈ ఆంక్షలు కేవలం ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోనే ఉంటుందని అధికారులు తెలిపారు.

# పాలమూరు బరిలో అతివల హవా
## – అభ్యర్థి నుంచి ఓటరు వరకు స్త్రీదే ఆధిపత్యం



**పాలమూరు :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. మహిళలంతా ఇంటికే పరిమితం కాకుండా ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీపడుతున్నారు. తాజాగా రాజకీయాల్లోనూ తమ బలాన్ని నిరూపించుకునేందుకు ముందుకొస్తున్నారు. ఓటర్ల నుంచి అభ్యర్థుల వరకు, వార్డు సభ్యుని పదవి నుంచి మేయర్ పదవి వరకు దాదాపు అన్నిచోట్లా మహిళలే ఉంటున్నారు.పెరిగిన మహిళ ఆధిక్యం : ఉమ్మడి జిల్లాలోని కార్పరేషన్?లో 18 మున్సిపాలిటీలు, 376 వార్డులకు 1,574 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో పురుషుల కంటే అధికంగా మహిళలే బరిలో ఉన్నారు. 742 మంది పోటీలో ఉంటే అందులో 832 మంది మహిళలే ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూసినా మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కింది.యువతులు, గృహిణిలు కూడా :అలాగే 18 మంది యువతులు కూడా తమ చదువు కొనసాగిస్తూనే రాజకీయాలోకి అడుగుపెడుతున్నారు.బరిలో మహిళా గ్రాడ్యుయేట్లు : పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 51 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు. అందులో 41 మంది మహిళలు. బరిలో దిగిన గ్రాడ్యుయేట్లు, అండర్? గ్రాడ్యుయేట్లలోనూ మహిళలదే పైచేయిగా ఉంది. ఉమ్మడి మహబూబ్ నగర్‌లో 21 ఏళ్ల పిన్న వయస్కురాలైన అభ్యర్థి, 84 ఏళ్ల అతిపెద్ద వయసున్న అభ్యర్థి ఇద్దరూ మహిళలే. ఈ ఎన్నికల్లో బీసీలు 939 మంది పోటీ పడితే అందులో 538 మంది మహిళలే. అయితే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల్లో మాత్రం మహిళలతో పోల్చితే పురుషుల సంఖ్యే అధికంగా ఉంది.అభ్యర్థులే కాదు గెలిపించే వారు కూడా : రాష్ట్రంలో 11వ తేదీన జరగనున్న ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944(ఏకగ్రీవాలతో కలిపి) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం పోటీదారుల్లో 6,508 మంది (50.27శాతం) మహిళా అభ్యర్థులు ఉన్నారు. పురుష అభ్యర్థులు 6,436 (49.73 శాతం) మంది. కేవలం అభ్యర్థులే కాదు ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే ఓటర్లలోనూ ఉమ్మడి జిల్లాలో మహిళలదే పైచేయి. ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఛైర్మన్ పదవులు మహిళలకే దక్కడంతో వారికి ఈసారి ప్రాధాన్యం పెరిగింది.ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు వీరే : అలాగే కొంత మంది మహిళలు ఎటువంటి పోటీ లేకుండా ఏకగ్రావంగా ఎన్నికయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున చౌటుప్పల్‌లో చింత ఉమామహేశ్వరి అనే అభ్యర్థి (17వవార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హాలియాలో పిల్లి చంద్రకళ(10), ఎదులాపురంలో తమ్మినేని మంగతాయి (15), హుజూర్‌నగర్‌లో నాగలక్ష్మి(3), కోదాడలో దేవరపల్లి మల్లేశ్వరి(11), వై.కుసు మకుమారి(31), కట్టెబోయిన జ్యోతి (21), మెదక్‌లో గొడల మానస(32), వికారాబాద్‌లో అనంత రెడ్డి(1), యాదగిరిగుట్టలో గుండిపల్లి వాణి (10)లు ఎన్నిక ఏకగ్రీవమైంది.ప్రచారాల్లో చురుగ్గా మహిళా అభ్యర్థులు : బీఆర్ఎస్ తరఫున వికారాబాద్‌లో విజయలక్ష్మి (15వ వార్డ్), కాంగ్రెసు పార్టీ నుంచి మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 58వ డివిజన్‌లో రమాదేవి, రామగుండం కార్పొరేషన్‌లోని ఒకటో డివిజన్‌లో మాడిపల్లి విజయలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజలంతా వీరిపై నమ్మకంతో ఇంత మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే బరిలో నుంచున్న మహిళలు ప్రచారాల్లో ఎంతో చురుగ్గా పాల్గొటున్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు తప్పిన ప్రమాదం



**మంచిర్యాల జిల్లా:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు పెను ప్రమాదం తప్పింది. మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ రోడ్డులో ఎమ్మెల్యే కాన్వాయ్ పైకి ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా దూసుకొచ్చింది. గమనించిన ఎమ్మెల్యే డ్రైవర్ అప్రమత్తమై చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పింది.

# బాలాజీ నాయక్ పిల్లలకు న్యాయం చేయాలి



**మర్రిగూడ, ఫిబ్రవరి 09 :** మర్రిగూడ మండలంలోని వెంకేపల్లి తండాకు చెందిన జటావత్ బాలాజీ నాయక్ (35), రజిత దంపతులు. వీరికి 15 ఏళ్ల లోపు కుమార్తె, కుమారుడు ఉన్నారు. బాలాజీ నాయక్ హైదరాబాద్‌లో కారు డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన జటావత్ హాథిరామ్ వరసకు వదిన అయినా రజితతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఇతను ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. హాథిరామ్ కు ఇంకా వివాహం కాలేదు. గత కొద్ది కాలంగా వీరి మధ్య జరుగుతున్న వివాహేతర సంబంధం బాలాజీ నాయక్ కు తెలిసి మందలించాడు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టి కూడా హెచ్చరించాడు. వారిద్దరు తీరు మార్చుకోలేదు. ఇంటి వద్ద బాత్రూంలో వారిరువురు ఈ నెల 2న ఏకాంతంగా ఉండడానికి చూసి భర్త తట్టుకోలేకపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన బాలాజీ నాయక్ తన కుమారుడు చరణ్ తో సెల్ఫీ వీడియో తీస్తూ తన ఆవేదనను వెల్లగక్కాడు. అందులో బతకలేనని పేర్కొన్నాడు. క్షణికావేశంతో ఈ నెల 3న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుమారుడు ఇరుగుపొరుగు వారికి చెప్పడంతో హుటాహుటిన బాలాజీని హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఈ నెల 7న మరణించాడు. మృతదేహాన్ని అదే రోజున పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాలాజీ సోదరుడు సాగర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.నిందితులను కఠినంగా శిక్షించాలిపచ్చని సంసారంలో చిచ్చు పెట్టిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హాథిరామ్ ను, భర్త మందలించినా ఇంతటి ఘాతుకానికి పాల్పడిన రజితను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాలాజీ కుటుంబ సభ్యులు, బంధువులు పిల్లలతో కలిసి మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అభం శుభం తెలియని చిన్నారులకు దిక్కు లేకుండా పోయిందని వారికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయడం లేదని, మృతదేహాన్ని కూడా అప్పగించడం లేదని వారు మండిపడ్డారు.పోలీసులు వ్యవహరిస్తున్నారుబాలాజీ నాయక్ మృతికి కారణ మైన నిందితులను పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. ఎస్ఐ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చనిపోయి రెండు రోజులు కావస్తున్న ఇంతవరకు డెడ్ బాడీ అప్పగించలేదన్నారు. న్యాయం చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులకు ఏ రకమైన కేసులు పెట్టారో, పిల్లల భవిష్యత్‌కు ఏ భరోసా కల్పిస్తారో అర్థం కావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని ఎస్ఐ వాహనాన్ని అడ్డుకుని తీవ్ర వాగ్వివాదానికి దిగారు. న్యాయం జరిగే వరకు పోలీస్ స్టేషన్ దగ్గరే ఉంటామని వారు పేర్కొన్నారు.

# ఖమ్మం జిల్లాలో సాగునీటి కోసం రైతన్నల ధర్నా



**ఖమ్మం జిల్లా :** ఖమ్మం జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏన్కూరు -- పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# మరోసారి కాంగ్రెస్‌కు ఓటేస్తే మరింత గోసపడతం



**సూర్యాపేట, ఫిబ్రవరి 09 :** మాయ మాటలు నమ్మి మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మరింత గోస పడుతమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పట్టణమంతా గులాబీ మయం గా మారింది. తాళ్లగడ్డ నుంచి ప్రారంభమైన రోడ్ షో కోర్టు చౌరస్తా, పూల సెంటర్, పి ఎస్ ఆర్ చౌరస్తా, రాఘవ ప్లాజా, వాణిజ్య భవన్ సెంటర్, శంకర్ విలాస్, గాంధీ విగ్రహం, కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. అక్కడే ఏర్పాటు చేసిన వేదికపై మాజీ మంత్రి ప్రసంగించారు. కేసీఆర్ అన్నట్టుగానే మళ్లీ 2014 కు ముందు రోజులొచ్చినయన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనతో ప్రజలకేం లాభం జరిగిందో అందరూ ఆలోచన చేయాలన్నారు. సీఎం, ఆయన మంత్రి వర్గమంతా దోచుకునే పనిలో పడ్డరని, మంత్రుల మధ్య సఖ్యత లేక ఒకరి బండారం ఒకరు బయట పెట్టుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లల్లో పంపకాల పంచాయితే కాదు.. రాసలీలల పంచాయితీలు పెట్టుకోవడం మరీ నీచం. ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులపై కూడా అబండాలు వేస్తున్నారని, అడ్డు అదుపులేని అరాచకాలతో రాక్షసానందం పొందుతున్నరని దుయ్యబట్టారు.నిధులు వెనక్కి పంపిన దుర్మార్గపు కాంగ్రెస్‌సూర్యాపేటకు మంజూరైనా నిధులు వెనక్కి పంపిన దుర్మారం కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. స్పోర్ట్స్ స్కూల్, స్టేడియం ఆధునీకరణకు రూ.25 కోట్లు, మహిళా పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాలకు రూ.25 కోట్లు. భానుపూరి కళా భారతి ఏర్పాటుకు రూ.50 కోట్లు. సీఎం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ.50 కోట్లు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.25 కోట్లు ఇలా కోట్లాది రూపాయలను వెనక్కి పంపిన పాపం కాంగ్రెస్ ది అన్నారు. ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల కాంగ్రెస్ నాయకులకు ఎంత సోయి ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు.అరాచక కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలిమార్పు తెస్తామన్న కాంగ్రెస్ 2014 కు ముందున్న మార్పు మాత్రం తెచ్చిందన్నారు. వాళ్లు పెంచిపోసించేది దోమలు, పందులు, రౌడీయిజమే అన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలవుతాయానే నమ్మకం పోయిందన్నారు. అరాచక కాంగ్రెస్ ను నమ్మి అభివృద్ధి చేసే కేసీఆర్‌ను వదులుకున్నరన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే ఒరిగిందేమి లేదని ప్రజలు తెలుసుకున్నరన్నారు. కాంగ్రెస్ అంటే కరువు, కష్టాలే అని ప్రజలకు అర్థమైందన్నారు. అభివృద్ధి కుంటపడింది, కనీసం చెట్లకు అరాచక కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఆడపిల్లకు భరోసా.. సర్పంచ్‌కు గ్రామస్తుల అభినందనలు



**నిజాంపేట, ఫిబ్రవరి 9:** నిజాంపేట మండలంలోని రజకపల్లి సర్పంచ్ వొజ్జ కనకరాజు సరికొత్త ఆలోచన చేసి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సర్పంచ్ కనకరాజు కాసింపూర్ గ్రామంలో పుట్టిన ఆడపిల్లకు కిట్టుతోపాటు రూ. 5000ను అందజేశారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో సమానమనే భావనతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ కనకరాజు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ కనకరాజును గ్రామస్తులు అభినందించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, ఆశా వర్కర్లు అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 24న టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ఛలో సెక్రటేరియట్‌కు పిలుపు



**హైదరాబాద్ :** ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ఈనెల 24న ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చింది.సోమవారం ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జేఏసీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై మాట్లాడారు.ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి , మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లగా హామీల అమలుకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసీని విస్తరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా విస్మరించిందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సి.ఎన్.కృష్ణ, జె.రాఘవులు, ఎన్.బాల్ రెడ్డి, ఎన్.బుద్ధ విశాల్, ఎం.ఎ.మజీద్, డి.రాంచందర్, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ , ప్రచార కార్యదర్శి సాయినాథ్ పాల్గొన్నారు.

# బడ్జెట్ భారత్ కోసమా అమెరికా కోసమా : అఖిలేశ్ యాదవ్ విమర్శలు



**న్యూఢిల్లీ:**భారత్– అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్రంపై సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం భారత్ మార్కెట్‌ను కేంద్రం అమెరికాకు అప్పగించిందని, అలాగే 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తిని వదిలేసిందని ఆరోపించారు. ఓ వార్త సంస్థతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు'బీజేపీ ప్రాథమిక ఆర్థిక అంశాలపై చర్చించాలనుకోవడం లేదు. మీరు(బీజేపీ) అమెరికాకు 500 బిలియన్ల డాలర్ల విలువైన భారత్? మార్కెట్?ను అప్పగించారు. మీ 'మేక్ ఇన్ ఇండియా' సింహం తుప్పు పట్టిపోయింది. ఇది వీర్ సావర్కర్‌పై చర్చించే సమయం కాదు. అలా చేస్తే చరిత్రలోని అనేక పేజీలు తిరగేయాలి. ఇక ఈ బడ్జెట్ అమెరికా కోసం చేసారా? లేదా భారత్? కోసం రూపొందించారా? ప్రతి విమానాశ్రయంలో మీరు చిరుధాన్యాల ప్రకటనలు పెడుతున్నారు. కానీ అదే సమయంలో వాటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మనం మన జంతువులకు కూడా తిండి పెట్టలేమా?' అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు.పశుగ్రాసం దిగుమతులపై ఆందోళనపశుగ్రాసం దిగుమతుల వల్ల స్థానిక పరిశోధనా సంస్థలు, గ్రామీణ జీవనోపాధి దెబ్బతింటోందని అఖిలేశ్ విమర్శించారు. 'ఝాన్సీలో గ్రాస్‌ల్యాం డ్ అండ్ ఫోడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. పశువుల పాల ఉత్పత్తి పెరగడానికి, నాణ్యత మెరుగుపడటానికి, కొవ్వు శాతాన్ని పెంచడానికి ఏ మేత మంచిదో పరిశోధన చేయడం వారి పని. కానీ మీరు పశుగ్రాసాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుని ఆ ప్రయత్నాన్ని నాశనం చేస్తున్నారు. దీని వల్ల పాడి పరిశ్రమలో ఉన్న వెనుకబడిన వర్గాలు, దళితులపై ప్రభావం పడుతుంది. బీజేపీ నాయకుల్లో ఎవరూ పాలు ఉత్పత్తి చేయరు. అంతా వెనుకబడిన వర్గాలు, దళితులే చేస్తారు. బీజేపీ నేతలు పెద్ద భూస్వాములు. అందుకే ముందు మార్కెట్‌ను చైనాకు ఇచ్చారు, ఇప్పుడు అమెరికాకు ఇచ్చారు' అని అఖిలేశ్ యాదవ్ అన్నారు.

## జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత హోటల్ వద్ద కారులో రెండు ఈవీఎంలు



**ముంబై:** జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత అర్ధరాత్రి వేళ ఒక హోటల్ వద్ద ఉన్న కారులో రెండు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) కనిపించాయి. దీంతో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఓటింగ్‌కు వినియోగించని 'రిజర్వ్' ఈవీఎంలని ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. వీటిని సకాలంలో స్ట్రాంగ్ రూమ్‌కు తరలించకపోవడంపై చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోలాపూర్‌తో సహా 12 జిల్లా పరిషత్, 125 పంచాయతీలకు ఫిబ్రవరి 7న ఎన్నికలు జరిగాయి.కాగా, పోలింగ్ ముగిసిన తర్వాత శనివారం అర్ధరాత్రి వేళ మోహోల్‌లోని ఒక హోటల్ సమీపంలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారి కోసం అద్దెకు తీసుకున్న కారులో రెండు ఈవీఎంలు కనిపించాయి. దీంతో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగినట్లు ఎన్సీపీ అభ్యర్థి ఆరోపించారు. దీనిపై విచారణ జరుపాలని డిమాండ్ చేశారు.మరోవైపు ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎన్నికల రిటరి ్నంగ్ అధికారి, తహసీల్దార్, పోలీస్ సిబ్బంది ఆ హోటల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉన్న కారు లోని ఈవీఎంలను తనిఖీ చేశారు. అవి 'రిజర్వ్' ఈవీఎంలు అని, ఓటింగ్ కోసం ఉపయోగించలేదని ఎన్నికల అధికారి తెలిపారు. ఆ రెండు ఈవీఎంలు సీలు వేసిన స్థితిలో ఉన్నా యని చెప్పారు.మహారాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఈ సంఘటనపై స్పందించింది. పోలింగ్ సమయంలో ఎలాంటి అవకతవకలు లేదా అక్రమాలు జరుగలేదని స్పష్టం చేసింది. రిజర్వ్ ఓటింగ్ సకాలంలో జమ చేయడంలో విఫలమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# వితంలో ఏదీ సులువుగా ఉండదు పరీక్షా పే చర్చలో విద్యార్థులతో మోదీ




**న్యూఢిల్లీ:** సాంకేతికత మనం పనిచేసే విధానాన్ని మారుస్తుందని, దాన్ని అర్థం చేసుకుని అవసరానికి తగినట్లుగా వినియోగించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అంతేగానీ సాంకేతికతే మిమ్మల్ని బానిసలుగా మార్చుకునే పరిస్థితికి వెళ్లొద్దని సూచించారు. 'పరీక్షా పే చర్చ రెండో ఎడిషన్‌లో భాగంగా పలువురు విద్యార్థులతో ప్రధాని మాట్లాడారు.ఈ సందర్భంగా కెరీర్ పురోగతికి సంబంధించి వారికి విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు వెలిబుచ్చిన సందేహాలకు సమధానాలు ఇచ్చారు. క్రమశిక్షణ, ప్రేరణ ఈ రెండింటిలో ఏది ముఖ్యం..? అన్న ప్రశ్నకు.. ఆ రెండింటినీ పోల్చకూడదని అన్నారు. ఎంత స్ఫూర్తి పొందినా ఆచరణలో క్రమశిక్షణ లేకపోతే సత్ఫలితాలు పొందలేరని అన్నారు. సమయపాలన, స్థిరత్వం, స్వీయ క్రమశిక్షణే మన ప్రేరణను అర్థవంతమైన ఫలితాలుగా మారుస్తుందని చెప్పారు.ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు నిజమేనా..? అన్న ప్రశ్నకు సాంకేతికత మన పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పారు. దాన్ని సరిగ్గా వినియోగించుకుంటే ఏఐకి విద్యార్థులు భయపడాల్సిన పనిలేదన్నారు. టెక్నాలజీతో ఎలా పనిచేయాలన్నది నేర్చుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. జీవితంలో ఏదీ సులువుగా ఉండదన్నారు.విద్యార్థులకు ఐదు ట్రావెల్ డెస్టినేషన్స్ చెప్పండి..? అని అడుగగా.. ముందు మన సొంత ప్రాంతాలపై దృష్టిపెట్టాలని చెప్పారు. మన జిల్లా, నగరం, రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన ప్రాంతాల జాబితాను రాసుకోవాలన్నారు. ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాలో ఎంచుకోవాలని చెప్పారు. అనంతరం మన సమీపంలో ఉన్న ప్రాంతాల విశిష్టతను తెలుసుకుంటే, అది భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.మంచి నాయకుడిగా ఎలా మారాలి..? అన్న ప్రశ్నకు మన విధివిధానాలకు ఎన్నటికీ భయపడకూడదని చెప్పారు. విధేయత, నిబద్ధతతో పనిచేయాలన్నారు. నిలకడగా సరైన పని చేయడమే నిజమైన నాయకత్వమని చెప్పారు. లీడర్‌షిప్‌నకు ముఖ్యమైన లక్షణం మీ తెలియజేయగలడమని అన్నారు.మెదడు ఆరోగ్యంగా పనిచేయాలంటే కంటినిండా నిద్రపోవాలని ప్రధాని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితాన్ని కూడా ఆస్వాదించాలని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంగా ఉండటం చాలా ముఖ్యమని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని ప్రధాని తెలిపారు.

## ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి భారత్ నిధులందిస్తోందంటూ పాక్ మంత్రి ఆరోపణలు.



**ఇస్లామాబాద్ :** ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి నెపాన్ని భారత్‌పై నెట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తూనే ఉంది. ఇస్లామాబాద్‌లోని షియా ముస్లింలకు చెందిన ఖదీజతుల్ కుబ్రా మసీదు, ఇమాంబర్గా (అషూర్‌ఖానా)లో గుర్తు తెలియని ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చేసుకోవటంతో 69 మంది మరణించారు. 169 మంది గాయపడ్డారు. ఈ దాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ వచ్చిన వార్తలను కేంద్రం ఖండించింది. అయినప్పటికీ పాక్ నేతలు మాత్రం భారత్‌పై ఆరోపణలు చేస్తూనే ఉన్నారుతాజాగా పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహసిన్ నఖ్వీ భారత్‌ను నిందిస్తూ ఆరోపణలు చేశారు. తమ దేశంలోని ఉగ్ర సంస్థలకు భారత్ నిధులందిస్తోందని అన్నారు. తాజా దాడిలో ఐసిస్, తాలిబన్ల పేర్లు బయటకు వచ్చాయని, వారికి భారత్ నుంచే నిధులు, లక్ష్యాలు వస్తున్నాయని ఆరోపించారు. మొదట్లో ఒక్కో ఉగ్రవాదికి 500 డాలర్లు వచ్చేవని, ప్రస్తుతం 1500 డాలర్లు అందుతున్నాయని అన్నారు. వారి బడ్జెట్‌ను ఎవరో పెంచుతున్నారని అన్నారు. తాజా దాడిలో అఫ్గాన్ పౌరుడే ప్రధాన సూత్రధారి అని, అతడిని అరెస్ట్ చేశామని నఖ్వీ తెలిపారు ఈ దాడికి బాధ్యత వహిస్తూ వెంటనే ఎవరూ ప్రకటన చేయలేదు అయితే, ఇది తెహ్రీక్ ఏ తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) పని అయి ఉండొచ్చని పోలీస్ వర్గాలు తెలిపాయి. దాడికి పాల్పడిన వ్యక్తి పాకిస్థాన్ పౌరుడు కాదని పేర్కొన్నాయి. రెండు రోజుల పర్యటన కోసం పాకిస్థాన్‌కు వచ్చిన ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ ఇస్లామాబాద్‌లో ఉండగానే ఈ దాడి జరగటం సంచలనం సృష్టించింది. ఈ దాడిని భారత్ ఖండించింది.

# వాణిజ్యం ఒప్పందం కాదు- కొనుగోలుదారులు నిర్ణయిస్తారు' – రష్యా చమురు దిగుమతులపై పీయూశ్ గోయల్



**న్యూఢిల్లీ:**భారత్–అమెరికా మధ్య మధ్యంతర ఒప్పందం కుదిరిన తర్వాత రష్యా చమురు దిగుమతులపై తలెత్తిన సందేహాలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ స్పష్టత ఇచ్చారు. రష్యా చమురు కొనుగోలుపై నిర్ణయాలు పూర్తిగా దేశీయ కొనుగోలుదారులవేనని అన్నారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం వల్ల నిర్ణయించవని ఆయన అన్నారు. ఆదివారం ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'అమెరికా నుంచి క్రూడ్ ఆయిల్, ఎల్ఎన్‌జీ లేదా ఎల్‌పీడీ కొనడం భారత్‌కు వ్యూహాత్మకంగా ప్రమోజనాల ఆధారంగా తీసుకుంటాం. ఎందుకంటే మేం ఇంధన వనరులను వైవిధ్యపరచాల్సిన అవసరం ఉంది. అయితే ఏది కొనాలి, ఎక్కడి నుంచి కొనాలి అనే నిర్ణయాలు పూర్తిగా కొనుగోలుదారులవే. వాణిజ్య ఒప్పందం ఎవరు ఏమి కొనాలి, ఎక్కడి నుంచి కొనాలి అని నిర్ణయించదు' అని పీయూశ్ గోయల్ వివరించారు.'ఆకర్షణీయంగా వాణిజ్య ఒప్పందం'ఇక వాణిజ్య ఒప్పందం వ్యాపార మార్గాన్ని సులభతరం చేస్తుందని పీయూశ్ గోయల్ తెలిపారు. పోటీ దేశాల కంటే ప్రాధాన్యతను కల్పిస్తుందని అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అన్నీ పోటీలో ముందుండేందుకు ఇచ్చే ప్రాధాన్యత గురించే అని చెప్పారు. సాధారంగా మనకు 18 శాతం పరస్పర సుంకం ఉన్నప్పటికీ, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే తమకు మెరుగైన ప్రాధాన్యం ఉందని అన్నారు. అందుకే ఈ వాణిజ్య ఒప్పందం చాలా ఆకర్షణీయంగా మారిందని గోయల్ చెప్పారు.ఈ ఒప్పందం భారత్ రష్యా చమురు విధానాన్ని ప్రభావితం చేస్తుందా అని ప్రశ్నించగా, దీనిపై విదేశాంగ మంత్రిత్వ శాఖ వ్యాఖ్యానించడం సముచితమని పీయూశ్ గోయల్ అన్నారు. 'వివిధ మంత్రిత్వ శాఖలు విస్తృత అంశాలపై మేమంతా కలిసి పనిచేస్తాం. కానీ వాణిజ్య ఒప్పందంలోని సూక్ష్మాంశాలు, వివరాలు కావాలంటే వ్యవసాయ మంత్రి, గ్రామీణాభివృద్ధి మంత్రి, టెలికాం మంత్రి లేదా విదేశాంగ మంత్రిని అడిగితే వారికి అవి తెలియకపోవచ్చు. వారు నన్ను సూచిస్తారు. అలాగే భౌగోళిక--రాజకీయ అంశాలైతే నేను విదేశాంగ మంత్రికి పంపిస్తా' అని ఆయన తెలిపారు.'అతి పెద్ద సమస్యే కాదు'అంతకుముందు మరో వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రానున్న ఐదేళ్లలో అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్లు విలువైన వస్తు, ఉత్పత్తులను కొనడం అనేది భారత్‌కు సమస్యే కాదని పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. వాస్తవానికి అది చాలా చిన్న సంఖ్య అని, అమెరికాకు రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు) గిరాకీని అందించే సామర్థ్యం భారత ఆర్థిక వ్యవస్థకు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఏటా వివిధ ప్రపంచ దేశాల నుంచి రూ.27.17 లక్షల కోట్లు (300 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంటోందని తెలిపారు. భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్తున్న ఈ ఆర్డర్ల విలువ రానున్న ఐదేళ్లలో రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు)కు పెరుగుతుందని తాను అమెరికా వాణిజ్య శాఖ మంత్రి, అధికార వర్గాలకు వివరించానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ అమెరికా వస్తు, ఉత్పత్తులు సరైన ధరలకు లభిస్తే, ఈ ఆర్డర్లన్నీ దాని వైపుగా మళ్లుతాయని చెప్పానన్నారు.భారత్–అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్యఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ప్రకటనను విడుదల చేశాయి. ఈ ఒప్పందంలో భాగంగా అదనపు మార్కెట్ అవకాశాలను కల్పించడం, మరింత పటిష్టమైన 'సరఫరా' వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించినట్లు చెప్పాయి. ఈ ఒప్పందంలో భాగంగా భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అలాగే తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది.

# గూండారాజ్యాన్ని మేం ఆమోదించం: సీజేఐ



**న్యూఢిల్లీ:** గూండారాజ్యం ఆమోదయోగ్యం కాదు అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో ఓ న్యాయవాదిపై జరిగిన దాడి కేసులో సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ న్యాయవాది దాఖలు చేసిన అత్యవసర పిటీషన్ పై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఆశ్రయించాలని కోరింది. ఫిబ్రవరి 7వ తేదీన తీస్ హజారీ కోర్టులో నిందితుడి తరపున వాదిస్తున్న లాయర్‌పై మరో వర్గానికి చెందిన లాయర్, అతని మనుషులు కోర్టులోనే దాడి చేశారు. జడ్జీ ముందునేగా ఆ అటాక్ జరిగింది. కోర్టులో అందరు ఉన్నప్పుడే ఈ ఘటన జరిగినట్లు ఆ న్యాయవాది తన పిటీషన్‌లో పేర్కొన్నారు.చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై స్పందిస్తూ.. జనవరి 7వ తేదీన జరిగిన ఘటన గురించి ఢిల్లీ హైకోర్టు సీజేకు ఇన్ఫార్మ్ చేశారా అని సుప్రీం ప్రశ్నించింది. ఢిల్లీ హైకోర్టు సీజేకు లేఖ రాసి, ఆ లేఖను తనకు కూడా పంపమని సుప్రీం సీజే అన్నారు. తొలుత హైకోర్టు చీఫ్ జస్టిస్ దీనిపై స్పందించాలన్నారు. అయితే పరిపాలనా విభాగం చర్యలు తీసుకుంటుదని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. ఇలాంటి గుండారాజ్యం తమకు ఆమోదయోగ్యం కాదు అని, అంటే ఇక్కడ చట్టం విఫలమైనట్లే అని పేర్కొన్నది. తమ పరిధిలో ఉన్న హైకోర్టుకు వెళ్లాలని కోర్టు చెప్పింది.

# లోక్‌సభలో హైడ్రామా స్పీకర్ ఓం బిర్లాపైనే అవిశ్వాస తీర్మానం



**న్యూఢిల్లీ:**దేశ రాజధానిలో బడ్జెట్ సమావేశాల వేడి రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. లోక్‌సభలో తమ గొంతు నొక్కేస్తున్నారని, ప్రతిపక్ష నేతలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ.. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు విపక్ష 'ఇండి యా' కూటమి గట్టిగా యోచిస్తోంది. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పైనే ఇలాంటి తీర్మానం తీసుకురావాలని చూడటం అత్యంత అరుదైన పరిణామం కాగా .. అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు.విపక్షాల ప్రధాన ఆరోపణలు ఇవే..విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సోమవారం ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ) వంటి ప్రధాన పక్షాలు పాల్గొన్నాయి. అయితే విపక్షాలు స్పీకర్‌పై మండిపడటానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిది రాష్ట్రపతి ప్రసగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనివ్వకుండా స్పీకర్ అడ్డుకున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.అంతేకాకుండా కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని చెప్పుకొస్తున్నారు. ప్రతిపక్ష నేత ఖర్గేకు రాజ్యసభలో ప్రసంగించే అవకాశం దక్కక పోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అటు లోక్ సభలోనూ విపక్షాల నిరసనలతో సభా కార్యకలాపాలు పదేపదే స్తంభిం చాయి. అవిశ్వాస తీర్మానం నిబంధనలు ఏమిటి?రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఎ) ప్రకారం స్పీకర్‌ను తొలగించేందుకు తీర్మానం ప్రవేశ పెట్టవచ్చు. దీని కోసం కనీసం 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలంటే కనీసం 50 నుంచి 100 మంది ఎంపీల మద్దతు లేదా సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు స్పందిస్తూ.. "మా తదుపరి చర్యల కోసం వేచి చూడండి" అంటూ పరోక్షంగా ఈ వార్తను ధృవీకరించారు.ఒకవేళ తీర్మానం అమల్లోకి వస్తే..?ఒకవేళ ఈ తీర్మానం అమల్లోకి వస్తే.. అది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి నైతిక సంకటంగా మారుతుంది. అయితే లోక్‌సభలో ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నందున ఈ తీర్మానం వీగిపోయే అవకాశం ఉన్నప్పటికీ.. రాజకీయంగా స్పీకర్ స్థానాన్ని వివాదాల్లోకి నెట్టడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని విపక్షాలు భావిస్తున్నాయి.

# రష్యా ఇంధనం కొనేందుకు ఇంకా ఆర్డర్ ఇవ్వని భారత రిఫైనరీలు



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన రిఫైనరీ సంస్థలు.. రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను దాదాపు ఆపేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఓ కథనం ప్రముఖ మీడియా ఏజెన్సీలో ప్రచురితమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం సంస్థలతో పాటు అతిపెద్ద రిఫైనరీ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆఫర్లు వెల్లడించడం లేదని తెలిసింది. మార్చి, ఏప్రిల్ నెలకు కావాల్సిన ఆయిల్ లోడింగ్‌కు చెందిన ఆర్డర్లు రాలేదని ఆ మీడియా కథనంలో వెల్లడైంది. అయితే ఐఓసీ, బీపీ, రిలయన్స్ సంస్థలు.. మార్చి నెలకు కొంత మేర ఆర్డర్ గతంలోనే చేసుకున్నా.. ఇతర ఇండియన్ కంపెనీలు మాత్రం తమ ఆర్డర్‌ను పూర్తిగా నిలిపివేసినట్లు తెలిసింది. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ట్రేడ్‌డీల్ కుదిరిన నేపథ్యంలో భారతీయ రిఫైనరీలు రష్యా నుంచి చమురును కొనడం ఆపేసిట్లు భావిస్తున్నారు. రష్యా నుంచి ఇంధన దిగుమతులు 38 నెలల కనిష్టానికి పడిపోయాయి. 2025 డిసెంబర్‌లో 2.7 బిలియన్ల డాలర్లు ఉన్నది. ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వం నేరుగా ఆదేశాలు ఇవ్వకున్నా.. కంపెనీలు మాత్రం కొత్తగా ఎటువంటి ఆర్డర్ పెట్టలేదని తెలుస్తున్నది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com